# ఎరుకల గిరిజనులకు వెంటనే ఖాళీగా ఉన్న డబల్ బెడ్ రూములు ఇవ్వాలి

## రంగారెడ్డి కలెక్టర్ మరియు ప్రాజెక్టు డైరెక్టర్ లకు వినతి పత్రాలు

## భారత ఎరుకల కుల వృత్తుల అభివృద్ధి సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కండెల వెంకటేశ్వర్లు డిమాండ్

హైదరాబాద్

ఆదివాసి, ఎరుకల గిరిజనులకు వెంటనే ఖాళీగా ఉన్న డబల్ బెడ్ రూములు, మినీ ఫంక్షన్ హాల్ కు 1000 గజాల స్థలం మరియు ఎరుకల స్మశాన వాటికకు ఐదు ఎకరాలు స్థలము ఇవ్వాలని భారత ఎరుకల కుల వృత్తుల అభివృద్ధి సేవా సంఘం (బీవైకెఎఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు కండెల వెంకటేశ్వర్లు కోరారు. నేడు ఎల్బీనగర్ నియోజకవర్గం మనసురాబాద్ డివిజన్లో సర్వే నెంబర్ 4, సర్వే నెంబర్ 5 లో గత కొన్ని సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని మరియు వివిధ కాలనీలలో కిరాయి ఇళ్లల్లో కిరాయికి ఉంటూ పొరకలు అమ్ముకుంటూ తల వెంట్రుకలు సవురాలు కట్టుకొని అమ్ముకుంటూ దినసరి కూలీలుగా ఆటో రిక్షాల డ్రైవర్లుగా వివిధ పనులు చేసుకుంటూ పిల్లల్ని చదివించుకుంటూ అద్దె ఇండ్లకు ఇంటి కిరాయిలు కట్టలేక ఇబ్బందులు పడుతు ఇంట్లో ఏదైనా చిన్న చిన్న ఫంక్షన్లు జరిగినపుడు వేలాది రూపాయలు ఫంక్షన్ హాల్లకు కట్టలేక ఇబ్బందులు పడుతూ మరియు ఎరుకుల గిరిజనులలో ఎవరైనా దురదృష్టవశాత్తు చనిపోతే ఎక్కడ దహనం చేయాలో తెలియక ఏ స్మశాన వాటికకు వెళ్ళిన ఆయా స్మశాన వాటికలలో మా కులానికి సంబంధించిన స్మశాన వాటికలలో మీరు ఎలా పెడతారు అని గొడవలకు దిగుతున్నారని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి వినతిపత్రం ఇచ్చి వివరించగా వెంటనే కలెక్టర్ స్పందిస్తూ ప్రాజెక్టు డైరెక్టర్ చంప్ల నాయక్ దగ్గరికి ఫైల్ పంపించగా పై విషయాన్ని తెలిపి, ప్రాజెక్టు డైరెక్టర్ కి మరో వినతిపత్రం సమర్పించారు.



ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు కండెల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆదివాసి, ఎరుకల గిరిజనులకు వెంటనే ఖాళీగా ఉన్న డబల్ బెడ్ రూములు ఇచ్చి ఆదుకోవాలని మినీ ఫంక్షన్ హాల్ మరియు ఎరుకుల తెగకు ప్రత్యేక స్మశాన వాటికలను ఇప్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో (బీవైకెఎఎస్) భారత ఎరుకల కుల వృత్తుల అభివృద్ధి సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి వనం గంగయ్య, కండెల మారయ్య, కండెల విజయ్ దాసరి గంగాధర్, జగన్నాథం వెంకన్న, పూజారి వెంకన్న, జే కృష్ణ, జే శేఖర్, కండెల తరుణ్, మజ్జగిరి, మద్దిలేటి, కుంభం సుంకయ్య,, కోనేటి అనురాధ, కోనేటి పద్మ, వనం శాంతి, వజ్గిరి శాంత, రాగా ఆనిత, కోనేటి యాదమ్మ, వజ్గిరి రోజా, రుద్రాక్ష పద్మ తదితరులు పాల్గొన్నారు.



## మరకత శివలింగానికి పూజలు నిర్వహించిన బిజెపి సీనియర్ నాయకులు బిర్లసురేష్

**శంకర్ పల్లి :** రంగారెడ్డి జిల్లా, శంకర్ పల్లి మండలం చందిప్ప గ్రామంలో 1000 సంవత్సరాల క్రితం చాణుక్య రాజులు ప్రతిష్ఠించిన మరకత( ఆకుపచ్చ) శివలింగానికి సోమవారం శంకర్ పల్లి పట్టణానికి చెందిన సీనియర్ బిజెపి నాయకులు బీర్ల సురేష్ వారి కుటుంబ సభ్యులు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సత్యనారాయణ వ్రతం సందర్భంగా వచ్చిన భక్తులకు అన్నదాన వితరణ చేశారు.











## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన



ధర్మఘంట నవంబర్ 24 నకిరేకల్

మండల పరిధిలోని నోముల గ్రామంలో మంజూరైన 74 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపన చేసి, ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల-మాధవ్ రెడ్డి, %ూూజూ% చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు..





















